ఆరోగ్య కేంద్రం తనిఖీ



రిపోర్టులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 11: పట్టణంలోని పాత మంచిర్యాలలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్ తనిఖీ చేశారు. టీకా కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బంది, సర్వే కార్యక్రమంలో పాల్గొంటున్న నర్సింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పట్టణంలో నర్సింగ్ కాలేజీ విద్యార్థులు , వైద్య సిబ్బంది చేస్తున్న జ్వర సర్వే రిపోర్టులను పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి వారితో మాట్లాడి ఆరోగ్య సమ స్యలను తెలుసుకోవాలని సూచించారు. జ్వరం లక్షణాలుంటే పరీక్షలు చేయాలని సూచించారు. మూడు రోజుల కన్నా ఎక్కువ బాధ పడుతున్న వారిని ఆసుపత్రులకు తరలించాలని చెప్పారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో మందులను నిల్వ ఉంచుకోవాలని, వంద శాతం వ్యాక్సిన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ శివ ప్రతాప్, వెంకట్, సాయి, బుక్క వెంకటేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



ఇందారంలో గోదావరి వద్ద అధికారులకు సూచనలు ఇస్తున్న సీపీ శ్రీనివాస్

జైపూర్, సెప్టెంబరు 11: కట్టుదిట్టమైన భద్రత చర్యలతో గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలిని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. గణేశ్ నిమజ్జన శోభాయాత్ర ఏర్పాట్లలో భాగంగా బుధవారం పోలీసు అధికారులతో కలిసి జైపూర్ మండలంలోని ఇందారం గోదావరి నదిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా నుంచి శ్రీరాంపూర్, రామకృష్ణపూర్, జైపూర్ ప్రాంతాల నుంచి గణనాథుల విగ్రహాలు రానున్న దృష్ట్యా ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గోదావరిపై నుంచి నిమజ్జనం జరగనున్న దృష్ట్యా గజ ఈతగాళ్లు, లైటింగ్, బందోబస్తు, తాగునీరు సక్రమంగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ మోహన్, సింగరేణి అధికారులు , పోలీసులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

భీమారం, సెప్టెంబరు 11: పరిసరాలను పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని మండల స్పెషల్ ఆఫీసర్ కల్పన అన్నారు. మండల కేంద్రంలో పారిశుధ్య పనులను బుధవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు తడి, పొడి చెత్తలను వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మందులు అందుబాటులో ఉంచుకోవాలి

జైపూర్, సెప్టెంబరు 11: సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో మందులను అందుబాటులో ఉంచుకోవాలని జడ్పీ సీఈవో గణపతి అన్నారు. మిట్టపల్లి హెల్త్ సబ్ సెంటర్‌ను బుధవారం సందర్శించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రోజు ఎంత మందికి మందులు ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముదిగుంట , కాన్కూరు గ్రామాల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. రోడ్ల నీరు నిల్వలేకుండా చూడాలని కార్యదర్శులకు సూచించారు. పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. నీటి కుళాయిల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 11: రైతులను ఇబ్బంది పెట్టొద్దని నేషనల్ హైవే 63 రహదారి హాజీపూర్, లక్షెట్టిపేట మండలాల బాధితులు బుధవారం కలెక్టర్‌ను కలిసి హైకోర్టు ఇచ్చిన ఇంటీరియర్ డైరెక్షన్ ఆర్డర్‌ను వినతి పత్రంతో కలిపి అందించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు తుల మధుసూదన్‌రావు మాట్లాడుతూ హైకోర్టు ఆర్డర్ ప్రకారంగా రైతుల భూముల్లో ఏ విధమైన కార్యక్రమాలు చేపట్టరాదని కోర్టు తెలిపిందన్నారు. ఈ ఆర్డర్ కోర్టుకు వెళ్లిన కొంత మంది రైతులకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం మిగిలిన కార్యక్రమాలు చేయడం సరికాదని చెప్పారు. ఇది అందరి రైతుల కోసం హైకోర్టును ఆశ్రయించామని చెప్పారు. కోర్టు తాత్కాలికంగా ఈ ఆర్డర్‌ను ఇచ్చిందన్నారు. రెండు వారాల్లో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు రైతులు కోర్టును ఆశ్రయించిన విషయాలపై కౌంటర్ వేయాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. కోర్టు విచారణ కొనసాగుతున్నంత సేపు రెవెన్యూ అధికారులు రైతులను ఇబ్బందులు పెట్టకుండా చూడాలని కలెక్టర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో రైతులు జనార్దన్‌రెడ్డి, తిరుపతి, కొండల్‌రెడ్డి, మల్లేష్, దేవయ్య, మధుకర్, రాజిరెడ్డి అశోక్ పాల్గొన్నారు.

543 ఎకరాల్లో పంట నష్టం



దండేపల్లి మండలంలో పంట చేలలో నిలిచిన గోదావరి వరదనీరు(ఫైల్)

- భారీ వర్షాలతో చేన్లలోకి చేరిన వరదనీరు
- నష్టం అంచనా నివేదిక తయారీలో అధికారులు
- ప్రభుత్వ సాయం కోసం రైతుల ఎదురుచూపు

మంచిర్యాల, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో 543 ఎకరాల్లో పంట నీటి పాలుకావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట మొలక దశలోనే నీట మునగడంతో కనీసం పెట్టుబడులు కూడా రాని పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా ఏపుగా పెరిగిన పత్తి పంటకు భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. వర్షాలు సరిపడా కురు స్తాయనే నమ్మకంతో జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో అధికంగా పత్తి సాగు చేశారు. సుమారు లక్ష పైచిలుకు ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నట్లు చెబుతున్నారు.

393 మంది రైతులకు..

భారీ వర్షాల కారణంగా జిల్లాలోని పలు మండలాల్లో ప్రధానంగా 393 మందికి రైతులకు చెందిన పత్తి, వరిపంటలు 543 ఎకరాల్లో నీట మునిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు అంచనాకు వచ్చారు. ఖానా పూర్ నియోజక వర్గంలోని జన్నారం మండలంలో తొమ్మిది గ్రామా ల్లోని 167 మంది రైతులకు చెందిన మొత్తం 171 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. కాగా చెన్నూరు నియోజక వర్గంలోని చెన్నూరు మండలంలో ఆరు గ్రామాల్లోని 60 మందికి చెందిన 127 ఎకరాల పంట పూర్తిగా నీటిపాలైంది. జైపూర్ మండలంలోని నాలుగు గ్రామాల్లో 40 మంది రైతులకు చెందిన వంద ఎకరాల్లో పంట ధ్వంసమైంది. మంచిర్యాల నియోజక వర్గంలోని హాజీపూర్ మండలంలో రెండు గ్రామాల్లోని 39 మంది రైతులకు చెందిన 89 ఎకరాల పంట నీటిపాలు అయింది. నస్పూర్ మండలంలోని ఒక గ్రామంలో 19 మంది రైతులకు చెందిన 41 ఎకరాల్లో నష్టం వాటిల్లింది. మంచిర్యాల మండలానికి సంబంధించి రెండు గ్రామాల్లో 39 మంది రైతులకు చెందిన 89 ఎకరాల పంట నీట మునిగింది.

పెట్టుబడులు పెట్టి..

భారీ వర్షాల కారణంగా జిల్లాలోని పత్తి, వరి, ఇతర పంటలు సాగు చేసిన రైతన్నలకు తీరని నష్టం వాటిల్లింది. పంట సాగు సమయంలో ఎకరాకు రూ. 40 వేలు వెచ్చించినట్లు రైతులు చెబుతున్నారు. భూములు దున్నడం మొదలుకొని విత్తనాలు వేయడం ఎరువులు, కలుపు తీయడం, కూలీలకు లక్షలు వెచ్చించారు. సకాలంలో వర్షాలు కురవడంతో ముఖ్యంగా పత్తి పంటపై రైతులు గంపెడాశలు పెట్టుకున్నారు. కాగా అతివృష్టి కారణంగా వారి ఆశలన్నీ అడియాశలు అయ్యాయి. పంట మొత్తం తుడిచి పెట్టుకుపోవడంతో రెక్కల కష్టం కూడా మిగల క పోగా, సాగు కోసం చేసిన అప్పు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు.

మండలాల వారీగా..

వ్యవసాయ అధికారులు ప్రాథమికంగా అంచనా వేసిన ప్రకారం మండలాల వారీగా నష్టం ఇలా ఉంది. జన్నారం మండలంలో 129 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లగా, 43 ఎకరాల్లో పత్తి పంట, ఏడు ఎకరాల్లో కందికి నష్టం వాటిల్లింది. హాజీపూర్ మండలంలో 43 ఎకరాల్లో పత్తి, 28 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. మంచిర్యాల మండలంలో 80 ఎక రాల్లో పత్తి పంట, మూడు ఎకరాల్లో వరి నీటి పాలైంది. నస్పూర్ మండలంలో తొమ్మిది ఎకరాల్లో పత్తి, 23 ఎకరాల్లో వరి నీట మునిగింది. జైపూర్ మండలంలో వంద ఎకరాల్లో పత్తి పంటకు నష్టం వాటిల్లగా, చెన్నూరు మండలంలో 90 ఎకరాల్లో పత్తి పంట నీట ముగింది.

క్షేత్ర స్థాయిలో..

జిల్లాలో భారీ వర్షాల కారణంగా వివిధ రకాల పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయడంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. పంట చేలను సందర్శించి ఏ మేరకు దెబ్బతిన్నాయో పరిశీలిస్తున్నారు. జైపూర్, భీమారం మండలాల్లో పూర్తిస్థాయిలో నష్టం అంచనా వేయకపోవడంతో సమగ్ర నివేదికను తయారు చేయడంలో కొంత ఆలస్యమవుతున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. నష్టం అంచనా పూర్తికాగానే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయను న్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి రైతులు నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ. 10వేలు పరిహారం చెల్లిస్తామని ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు నష్టపరిహారం చేతికి అందినా కనీసం పెట్టుబడులు తిరిగొస్తాయన్న ఆశతో ఉన్నారు. అధికారులు జరిగిన నష్టాన్ని త్వరగా అంచనావేసి, ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



బీజేపీ సభ్యత్వం అందజేస్తున్న రఘునాథ్ వెరబెల్లి

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 11: కార్యకర్తలు, నాయకులు సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. పట్టణంలోని అర్చనటెక్స్ చౌరస్తాలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ పరిపాలకు ఆకర్షితులై ప్రజలందరు స్వచ్చందంగా బీజేపీ సభ్యత్వ నమోదు తీసుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరూ 8800002024 నేంబర్‌కు మిస్డ్‌కాల్ ఇచ్చి సభ్యత్వం పొందాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి బూత్‌లో బీజేపీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు చేపట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు వెంక టేశ్వర్‌రావు, నాయకులు పురుషోత్తం, రాము, కృష్ణమూర్తి, శ్రీనివాస్, శ్రీదేవి, ప్రవీణ్, తాజ్ ఖాన్, సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాజమౌళి, రాజన్న తదిత రులు పాల్గొన్నారు.

కన్నెపల్లి: మండలంలో బీజేపీ సభ్యత్వాన్ని సకాలంలో పూర్తి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ అన్నారు. మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ సభ్యత్వం చేయించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామన్న యాదవ్, తిరుపతి, రాజయ్య, గోవర్ధన్, శ్రీనివాస్, దేవాజీ పాల్గొన్నారు.

ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

మంచిర్యాల, సెప్టెంబరు 11: పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని తెలంగాణ విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. మంచిర్యాలలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరారు. లేకుంటే ఆందో ళనలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నితీష్, సాయికుమార్, మధుకర్, ప్రభాకర్, కిరణ్, మధు, రఘు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

మందమర్రిరూరల్, సెప్టెంబరు 11: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో రాజేశ్వర్ సూచించారు. బుధవారం మండలంలోని చిర్రకుంట, ఆదిల్‌పేట, మామిడిగట్టు గ్రామాల్లో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. పరిసరాలను ప్రజలందరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శులు శిరీష, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

వందే భారత్ రైలుకు జిల్లాలో హాల్టింగ్ ఇవ్వాలి



మాట్లాడుతున్న సబ్బని రాజేంద్రప్రసాద్

బెల్లంపల్లి, సెప్టెంబరు 11: మంచిర్యాల జిల్లా రైల్వేస్టేషన్‌లో ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్ వందే భారత్ రైలుకు హాల్టింగ్ ఇవ్వాలని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 15న వందేభారత్ రైలును ప్రధాని మోదీ ప్రారంభిస్తున్నారని తెలిపారు.ఈ రైలు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ప్రారంభమై సేవాగ్రాం, చంద్రపూర్, బల్లార్షా, రామగుండం, ఖాజీపేటల్లో మాత్రమే హాల్టింగ్ ఇవ్వడం బాధకరమన్నారు. మంచిర్యాల, బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లల నుంచి నిత్యం వేల మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటారని తెలిపారు. బెల్లంపల్లి, మంచిర్యాల రైల్వేస్టేషన్‌లలో రైలుకు హాల్టింగ్ లేకపోవడం సరైంది కాదని,ఇక్కడి ఎమ్మెల్యే, ఎంపీలు చోద్యం చూస్తున్నారని, ప్రజలపై ప్రేమ ఉంటే వందే భారత్ రైలుతో పాటు ఇతర రైళ్లను బెల్లంపల్లి, మంచిర్యాలలో ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, నాయకులు రమేష్, సతీష్, సురేష్, శ్రీనివాస్, ఆకాష్, అన్వేష్ పాల్గొన్నారు.

ఎనిమిది మంది బైండోవర్

జన్నారం, సెప్టెంబరు 11: పట్టణంతో పాటు మండలంలోని డీజే నిర్వహకులు సుమారు ఎనిమిది మందిని బుధవారం అదుపులోకి తీసుకుని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు. గణేశ్ నిమజ్జనంలో ఎవరు డీజేలు పెట్టకూడదన్నారు. ప్రభుత్వం డీజేలకు అనుమతి ఇవ్వలేదని ఎవరైనా డీజేలు పెడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

లక్షెట్టిపేటరూరల్: పట్టణంతో పాటు మండలంలోని డీజే నిర్వహకులు సుమారు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని ఎస్ఐ సతీష్ తెలిపారు. గణపతి నిమజ్జనంలో డీజేలు పెడితే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

అటవీశాఖ అధికారుల ర్యాలీ

మంచిర్యాల, సెప్టెంబరు 11: జిల్లా కేంద్రంలో అటవీ సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించు కుని అటవీశాఖ అధికారులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. మంచిర్యాల డీఎఫ్‌వో శివ్‌ఆశిష్ సింగ్ ఆధ్వర్యంలో విధి నిర్వహణలో మృతిచెందిన అటవీ అమరవీరులను స్మరిస్తూ ఐబీ చౌరస్తా నుంచి జిల్లా అటవీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎఫ్‌డీవో సర్వేశ్వర్, వేణుబాబు, జిల్లా అటవీ క్షేత్రాధికారి రత్నాకర్‌రావు, ఎఫ్ఆర్‌వో సుభాష్, అటవీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు: చెన్నూరు అటవీ డివిజన్ కార్యాలయం ఆవరణలో అటవీ అధికారులు బుధవారం అమరులైన అటవీ శాఖ అధికారులకు ఘనంగా నివాళులర్పించారు. చెన్నూరు అటవీ డివిజన్ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో చెన్నూరు , నీల్వాయి ఫారెస్టు రేంజ్ అధికారి అప్పలకొండ, కోటపల్లి ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ సదానందం, డీవైఆర్‌వోఎస్ ప్రమోద్, లావణ్య, ఎఫ్‌బీవోలు, వాచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు సులభ రీతిలో బోధించాలి

- కలెక్టర్ కుమార్ దీపక్

దండేపల్లి, సెప్టెంబరు 11: ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యేలా సులభ రీతిలో బోధించాలని కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. దండేపల్లి మండలం కొర్విచెల్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దండేపల్లిలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన బుధవారం సందర్శించారు. పాఠశాలల పరిసరాలు, తరగతి గదులు, రిజిస్టర్లు పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ సర్కార్ బడిలో చదువుకునే విద్యార్థుపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వర్షకాలంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం పోషక విలువ గల నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమశిక్షతో చదువుకోని ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని ఆయన పరీక్షించారు. అనంతరం కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు అందించే సేవలను పరిశీలించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యలయాలకు వెళ్లి రికార్డులు తనిఖీ చేశారు. ధరణి సహాయ కేంద్రాన్ని సందర్శించి పెండింగ్‌లో ఉన్న భూసమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కార్యాలయానికి వచ్చిన వారితో కలెక్టర్ మాట్లాడారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాల పనితీరును పరిశీలిం చారు. ప్రజాపాలన సంబంధిత ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అందించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో చెత్తాచెదారం తొలగిం చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సంధ్యా రాణి, ఎంపీడీవో ప్రసాద్, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలి

కన్నెపల్లి, సెప్టెంబరు 11: విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముకేష్ అన్నారు. కన్నెపల్లిలోని కస్తూర్బా పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడారు. క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం, ఇతర సౌకర్యాలను కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కాగా జడ్జి మాట్లాడుతున్న సమయంలో పాఠశాల గదిలోకి పాము రావడంతో అందరు ఉలిక్కిపడ్డారు. కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, కన్నెపల్లి పోలీసులు పామును పట్టుకుని దూరంగా వదిలి పెట్టారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతోనే పాములు వస్తున్నాయని విద్యార్థినులు తెలిపారు. పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.

విద్యార్థులు ప్రయోగాలపై దృష్టి సారించాలి

చెన్నూరు, సెప్టెంబరు 11: విద్యార్థులు ప్రయోగాలపై దృష్టి సారించాలని జిల్లాస్థాయి జిజ్ఞాస సంచార ప్రయోగశాల నిర్వహకులు సాయికుమార్, సంపత్ అన్నారు. జిల్లా సైన్స్ కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని సుద్దాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పించారు. మానవ శరీరంలోని అంతర్గత అవయవాలు, నైపుణ్యంతో పనిచేసే పరికరాల ద్వారా ప్రయోగాలను ఎలా పెంపొందించుకోవాలని వివరించారు. ఆయ స్కాంత ఆకర్షణ, లిట్మస్ పేపర్లు, సోలార్ వ్యవస్థ, పెరిస్కోప్ ఉపయోగాలు తదితర ప్రయోగాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణల కోసం నిరంతరం ప్రయోగాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తిరుపతి, ఉపాధ్యాయులు రవీందర్, రామస్వామి, భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బీరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,మున్సిపల్,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 26-09-2024 ,వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం. 1-10-85, 1 వ అంతస్తు, దేవి లాకేస్ X రోడ్, నిఖిల్‌సాయి హోటల్ ఎదురుగా నిజామాబాద్ -III

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
NIRMLPJ2403020007	SIDDAM SWARUPA	NIRMLPJ2403210009	LAXMAN MARRIPELLI
NIRMLPJ2403020013	SIMHARAJU SANTOSH	NIRMLPJ2403220011	LONKOJU ANAND
BHGALPJ2403050002	DADIVI BALAIAH	BHGALPJ2403220001	SHAIK KAREEM
ADILDPJ2403050001	LAXMAN ATHRAM	ARMOOPJ2403220006	NUNE KALYAN KUMAR
BHGALPJ2403050015	THOGATI HARISH	ADILDPJ2403230003	SHAIK TOUFIQ
CDBHSPJ2403060014	CHIPIRI SAINATH	NIRMLPJ2403260012	RAJA REDDY KATIPELLY
BHGALPJ2403060004	GOLI LAVANYA	NIRMLPJ2403260002	SUWARNA BUKA
NIRMLPJ2403070010	KALEKAR YOGESHWER	NIRMLPJ2403260008	NARAYANA MANDA
NIRMLPJ2403070004	SRI RAMOJI SHARATH KUMAR	NIRMLPJ2403270001	SIMHARAJU SANTOSH
ADILDPJ2403090004	SANDEEP RAJU YERRAM	BHGALPJ2403270008	THOGATI NAGESH
BHGALPJ2403150003	BADHAVATH JEEVAN	ARMOOPJ2403270003	SANTHOSH POLKAM
NIRMLPJ2403150006	MAJEED	CDBHSPJ2403270001	MAHESH DODLOLLA
NIRMLPJ2403180001	SURAM VENKATI	NIRMLPJ2403280012	GANESH CHARI THATIKONDA
NIRMLPJ2403180006	POTLURI SRINIVASARAO	BHGALPJ2403280010	THOGATI NAGESH
ARMOOIP2403180001	SRIRAM SUJATHA	BHGALPJ2403290006	THOGATI NAGESH
NIRMLPJ2403190008	MUDARAPU RAVI	BHGALPJ2403310001	GUGULOTH ARJUN
NIRMLPJ2403190007	GHOREMIYA SK	ARMOOPJ2404010003	KIRAN KUMAR PANDAYALA
ADILDPJ2312210012	KUBDUDDIN KHAN	NIRMLPJ2404020008	SRIJAN TADAPAKALA
BHGALPJ2403210012	THOGATI NAGESH		

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ యం.అశోక్ కుమార్** సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటి రోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 12.09.2024
స్థలం: నిజామాబాద్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

WANTED

★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను / పేషెంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 25K. క్వాలిఫికేషన్ : ఏదీ డిగ్రీ. ఫోన్ : 8977547749

AJH-002651

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక


క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147

ఈ నెల 20న బ్రహ్మాండమైన విడుదల



RELEASING BY SAHASRA ENTERTAINMENTS +91 92 999 99 549

108లో ప్రసవం

కాసిపేట, సెప్టెంబరు 11 : మండలంలోని సోనాపూర్‌కు చెందిన గిరిజన మహిళ చిక్రం నీలావతి బుధవారం 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. నీలావతికి నెలవారీ పరీక్షల కోసం మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లింది. వైద్యులు అక్టోబరు 13కు డెలివరీ డేట్ ఉందని చెప్పారు. మంచిర్యాల నుంచి దేవాపూర్‌కు ఆర్టీసీ బస్సులో ఇంటికి తిరిగి వస్తుండగా దేవాపూర్ సమీపంలో పురుటి నొప్పులు వచ్చాయి. దీంతో బస్టాప్ వద్ద బస్సును ఆపి స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి గమనిం చిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మందమర్రికి చేరుకోగానే పురుటినొప్పులు అధికం కావడంతో ఈఎంటీ దుర్గం ఆత్మరాం పురుడు పోశాడు. నీలావతి ఆడపిల్లకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉండడంతో మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విద్యార్థినికి అభినందన

తాండూర్, సెప్టెంబరు 11: మెరుగైన ర్యాంకు సాధించిన తాండూర్ మండలం మాదారంకు చెందిన దుగుట శ్రీజను బుధవారం పలువురు అభినందించారు. మంగళవారం వెలువడిన ఆల్ ఇండియా అగ్రి కల్చర్ ఫలితాల్లో శ్రీజ 81 వ ర్యాంక్ కేటగిరిలో 7 వ ర్యాంక్ సాధించింది.

చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించాలి

తాండూర్, సెప్టెంబరు 11: చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించాలని మండల ప్రత్యేకాధికారి అంజయ్య అన్నారు. అచ్చలాపూర్‌లో మండల అధికా రులతో కలిసి బుధవారం పారిశుధ్యపనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, కార్యదర్శి కల్పన పాల్గొన్నారు.

బాలుడిని ఆస్పతికి తరలించిన బ్లూ కోల్ట్స్ పోలీసులు

నస్పూర్, సెప్టెంబరు 11: ఫిట్స్‌తో ఇబ్బంది పడుతున్న ఓ బాలుడిని సీసీసీ నస్పూర్ బ్లూ కోల్ట్స్ పోలీసులు బుధవారం సకాలంలో ఆస్పత్రికి తరలించడంతో పలువురు అభినందించారు. శ్రీరాంపూర్‌కు చెందిన నిహాన్స్(1)కు జ్వరం వచ్చింది. తల్లిదండ్రులు మంచిర్యాలకు వెళ్లి డాక్టర్‌కు చూపించి మందులు తీసుకుని బైక్‌పై వస్తున్నారు. అప్పటికే తీవ్ర జ్వరంతో బాధ పడుతున్న బాలుడికి సీసీసీ కార్నర్ వద్దకు రాగానే ఫిట్స్ వచ్చాయి. సమీపంలో ఉన్న బ్లూ కోల్ట్స్ హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్ చంద్రశేఖర్ వెంటనే బాలుడిని సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

గుర్తు తెలియని యువకుడి ఆత్మహత్య

తాండూర్, సెప్టెంబరు 11: మండలంలోని రేచిని రైల్వేస్టేషన్ సమీపంలో బుధవారం రైలు కింద పడి గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ తెలిపారు. ఉదయం సుమారు 20 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని యువకుడు రాజధాని ఎక్స్‌ప్రెస్ కిందపడి ఆత్మహత్య చెసుకున్నట్లు పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

దండేపల్లి, సెప్టెంబరు 11: ఉపాధ్యాయుడు పాత రమేశ్ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకోవడంతో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

భీమారం, సెప్టెంబరు 11: భీమారం మండలంలోని పొట్యాల గ్రామానికి చెందిన తలండి సతీష్ పోగొట్టుకున్న ఫోన్‌ను బుధవారం పోలీసులు అందజేశారు. జూలై నెలలో తన ఫోన్ పోగొట్టుకోగా అదే రోజు భీమారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను గుర్తించారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రాములు సతీష్‌కు సెల్‌ఫోన్ అందజేశారు. కార్యక్రమంలో ఆపరేటర్ పున్నం పాల్గొన్నారు.

ఫేక్ ఫోన్‌కాల్స్ నమ్మకూడదు

చెన్నూరు, సెప్టెంబరు 11: కొన్ని రోజులుగా సీబీఐ ఆఫీసర్‌లంటూ పలువురికి ఫోన్‌లు చేసి మీ పిల్లలు డ్రగ్స్ కేసులో ఇరుక్కున్నారని ఫేక్ ఫోన్‌కాల్స్ చేసి బెదిరిస్తున్నారని ఇటువంటివి నమ్మవద్దని సీఐ రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రగ్స్ కేసుల నుంచి బయట పడాలంటే డబ్బులు పంపించాలని వేధింపులకు గురి చేస్తున్నారని ఇలాంటి ఫోన్‌కాల్స్ వస్తే స్పందించవద్దని, పోలీసులకు సమాచారం అందించాలని సీఐ రవీందర్ సూచించారు.


రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70- ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SRI VIJAYA FILMS


రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీ రమణ 35- అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE


నేడే బ్రహ్మాండమైన విడుదల



విమల్ 70 - బాలానగర్ 8.30,11.40,2.50,7.00,10.15
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned
సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి క్రాస్‌రోడ్స్ | జగదాంబ 70 - ఘట్‌కేసర్ | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
తారకరామ 70 - కాచిగూడ | రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ | రామకృష్ణ 35 - అబిడ్స్ | ఇంద్ర వెంకటరమణ - కాచిగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00


రేపే బ్రహ్మాండమైన విడుదల



విమల్ 70 - బాలానగర్ 8.30,11.40,2.50,7.00,10.15
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 ఎంఎం - సికింద్రాబాద్ | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | రామకృష్ణ 70 ఎంఎం - అబిడ్స్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

వ్యభిచారం నిర్వహిస్తున్న లాడ్జీపై పోలీసులు దాడి

నస్పూర్, సెప్టెంబరు 11: పట్టణంలోని జన్మభూమినగర్‌లోని ఓ లాడ్జీలో వ్యభిచారం చేస్తున్న ఆరుగురు విటులను పట్టణ పోలీసులు పట్టుకున్నారు. పట్టణ సీఐ బన్సీలాల్ బుధ వారం వివరాల వెల్లడించారు. పట్టణంలోని అన్ని లాడ్జీలను మంగళవారం సాయంత్రం తనిఖీలు చేపట్టారు. జన్మభూమినగర్‌లోని ఓలాడ్జీలో దాడి చేయగా ఆరుగురు వీటులతో పాటు లాడ్జి ఓనర్, మేనేజర్, భార్యతో పాటు నలుగురు మహిళలను పట్టుకున్నారు. లాడ్జీ యజమాని నెన్నెల మండలం జెండా వెంకటపూర్‌కు చెందిన గోదారి దుర్గయ్య అతడి భార్యకు లాడ్జీ నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. వీరు సులువుగా డబ్బు సంపాదించాలన్నా ఆశతో పేద మహిళలను మభ్యపెట్టి వ్యభిచారం చేయించేవారు. ఒక్కొక్క వీటుని వద్ద రూ. రెండు వేలు తీసుకునేవారు. బాధిత మహిళకు వేయి రూపాయలు ఇచ్చేవారు. ఇతర ప్రాంతాలకు చెందిన మహిళలను లాడ్జీకి రప్పించి వ్యభిచారం నిర్వహిస్తూ పట్టుబడినట్లు పట్టణ సీఐ బన్సీ లాల్ తెలిపారు. మంతెన శ్రావణ్ (నస్పూర్), బొడ్డుపల్లి శివకుమార్(పెద్దపల్లి), కూకట్ల పురుషోత్తం (సుంపుటం)పెరుగు ప్రసాద్ (కొనంపేట), బెడ్డల రాహుల్ (మెట్‌పల్లి), కన్నం శ్రావణ్‌కుమా ర్(మందమర్రి), లతో సహా లాడ్జీ ఓనర్, మేనేజర్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 15వేల నగదు నిరోధ్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడిలో ఎస్ఐలు సనత్, రాములు, వినిత, ఏఎస్ఐ సత్తయ్య, వెంకన్న, బ్లూకోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థుల గొడవ : ఆరుగురికి గాయాలు

బెల్లంపల్లి, సెప్టెంబరు 11: పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మంగళ వారం సాయంత్రం విద్యార్థుల మధ్య జరిగిన గొడవ కలకలం రేపింది. పాలిటెక్నిక్ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ జరుగుతున్న క్రమంలో మొదటి సంవత్సరం , తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల మధ్య సెల్‌ఫోన్ విషయంలో గొడవ జరిగింది. కళాశాలకు సెల్‌ఫోన్‌లు తీసుకురావద్దని సీనియర్ విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థికి సూచించడంతో వారి మధ్య వాదనలు కాస్త గొడవకు దారి తీశాయి. దీంతో మొదటి సంవత్సరం విద్యార్థి బెల్లంపల్లి పట్టణానికి చెందిన వాడు కావడంతో తన స్నేహితులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి కళాశాల వద్దకు రావాలని సూచించాడు. దీంతో దాదాపు వంద మందికి పైగా యువకులు కళాశాలకు చేరుకోగా ఇందులో కొంత మంది యువకులు గంజాయి, మద్యం మత్తులో వచ్చి తృతీయ సంవత్సరం చదువుతున్న ఆరుగురు విద్యార్థులను చితకబాదారు. దీంతో విద్యార్థులకు గాయాలు కావడంతో కళాశాల సిబ్బంది ఆస్పత్రికి తీసుకువెళ్లారు. కాగా బుధవారం గాయాలపాలైన విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థి , బయట నుంచి వచ్చిన యువకుల మీద అధ్యాపకులతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్యను వివరణ కోరగా విద్యార్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా దాడి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం పాలి టెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ విషయంపై పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌ను అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అల్లి సాగర్, దీపక్‌కుమార్, క్రాంతి కుమార్, మురళీ శ్రావణ్, రెడ్డి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

జ్వరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

హాజీపూర్, సెప్టెంబరు 11: వైద్య సిబ్బంది జ్వరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావు దేశ్‌పాండే, ఎంపీడీవో మధుసూదన్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వారు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. హాజీపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం చౌక ధరల దుకాణాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జెండా ఎగురవేసిన నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 11: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో మేకల దాసు, నగేష్, రవి, రాజేశ్వర్‌రావు, మహేందర్‌రెడ్డి, లక్ష్మణ్, రాయమల్లు, సారయ్య, రాజేశం, కిష్టయ్య పాల్గొన్నారు.

జిల్లాలో హైటెక్ వ్యభిచారం

- లాడ్జీలు..ఇళ్లు అద్దెకు తీసుకుని నిర్వహిస్తున్న వైనం
- వాట్సాప్ ద్వారా యువతుల ఫొటోలు పలువురికి చేరవేత

బెల్లంపల్లి, సెప్టెంబరు 11: జిల్లాలో గుట్టుచప్పుడు కాకుండా హైటెక్ వ్యభిచారం సాగుతోంది.. కొందరు బ్రోకర్లు వివిధ ప్రాంతాల నుంచి యువతులు, మహిళలను తీసుకువస్తూ వారితో వ్యభిచారం నిర్వహిస్తున్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేని కొందరు యువతులు, మహిళల ఫోన్ నంబర్లు సంపాదించి పరిచయాలు చేసుకుంటూ డబ్బు ఆశచూపి వ్యభిచార కూపంలోకి దింపుతున్నారు. జిల్లా కేంద్రంలోని కొన్ని లాడ్జీల్లో, ఇళ్లను అద్దెకు తీసుకుంటూ గుట్టుచప్పుడుగా వ్యభిచారం కొనసాగిస్తున్నారు. వాట్సాప్‌ల ద్వారా అమ్మాయిల ఫొటోలను పంపిస్తున్నారు.



జిల్లా కేంద్రంతో పాటు బెల్లంపల్లి, రామకృష్ణాపూర్, మందమర్రి, శ్రీరాంపూర్ వంటి పట్టణాల్లో వ్యభిచారం దందా సాగుతోంది. వాట్సాప్‌లో పంపించిన అమ్మాయిల ఫొటోలను సెలెక్ట్ చేసుకున్న తర్వాత ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా డబ్బులు పంపించాలని బ్రోకర్లు కోరుతున్నారు. వ్యభిచార దందా ఎవరికి అనుమానం రాకుండా నివాసాల మధ్య ఇండ్లు అద్దెకు తీసుకుని సాగిస్తున్నారు. కొన్ని రోజుల తర్వాత స్థానికులకు అనుమానం వస్తుండడంతో అక్కడ నుంచి మకాం మార్చి మరో ప్రాం తంలో ఇల్లు అద్దెకు తీసుకుం టున్నారు. జిల్లా కేంద్రంలోని కొన్ని లాడ్జీల నిర్వాహకులు డబ్బులు ఇస్తే ఎవరికైనా గదులను కేటయిస్తు న్నారు. వారి నుంచి గుర్తింపు కార్డులు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని లాడ్జీల నిర్వాహకులు సైతం వ్యభిచార దందా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు...

కొందరు బ్రోకర్లు యువతులను ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు తీసుకువచ్చి గుట్టుగా వ్యభిచారం సాగిస్తున్నారు. హైద్రాబాద్, విజయవాడల నుంచి రాత్రి సమయానికి చేరుకునే రైళ్లలో జిల్లా కేంద్రానికి తీసుకువచ్చి విటుల దగ్గిరికి పంపిస్తున్నారు. వచ్చిన అమ్మాయికు రూ.2 వేల నుంచి 3 వేలు ఇస్తూ విటుల వద్ద నుంచి అంతకు రెండింతలు వసూలు చేస్తున్నారు. కొందరు అమ్మాయిలకు షార్ట్‌ఫిల్మ్‌లలో అవకాశాలు ఇప్పిస్తామని, ఉద్యోగాలు ఇప్పిస్తామని చెబుతూ బ్రోకర్ల వద్దకు వచ్చిన తర్వాత వారికి డబ్బు ఆశ చూపి వ్యభిచారం చేయిస్తున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో నుంచి జిల్లా కేంద్రానికి వచ్చి వ్యాపార సముదాయాల్లో పనిచేసే యువతులు, మహిళలకు డబ్బు ఆశ చూపి వృత్తిలోకి దింపుతున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల జిల్లాలో జరిగిన కొన్ని సంఘటనలు

- జిల్లా కేంద్రంలోని ఓ లాడ్జీపై పోలీసులు దాడి చేసి ఇద్దరు విటులను, ముగ్గురు మహిళలను పట్టుకున్నారు.
- జిల్లా కేంద్రంలో ఓ ఇంటిపై పోలీసులు దాడి చేయగా కరీంనగర్‌కు చెందిన ఓ మహిళతోపాటు ఏడుగురు వ్యక్తులు కలిసి ఉండడంతో వారిని అరెస్టు చేశారు.
- పట్టణంలోని హమాలీవాడలో ఓ మహిళ వ్యభిచారం నడిపిస్తుందనే సమాచారం మేరకు పోలీసులు దాడి చేయగా ముగ్గురు విటులు, బెంగుళూరుకు చెందిన యువతిపై కేసు నమోదు చేశారు.
- మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ ఇంటిపై దాడి చేయగా మందమర్రికి చెందిన ఓ మహిళ అద్దెకు తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు వెలుగు చూసింది. హైదరాబాద్, విజయవాడ, బెంగుళూరుల నుంచి మహిళలను ఇక్కడకు తెప్పిస్తున్నట్లు గుర్తించారు. ఇద్దరు మహిళలతో వ్యభిచారం నిర్వహిస్తున్న 8 మంది విటులను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.
- వారం రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా వద్ద ఉన్న ఓ లాడ్జీలో పోలీసులు తనిఖీలు చేయగా వ్యభిచారం నిర్వహిస్తున్న 8 మంది విటులు లాడ్జీలో మహిళలతో పట్టుబడ్డారు. లాడ్జీ యాజమాన్యంపై , విటులపై పోలీసులు కేసు నమోదు చేసి యువతులను సఖి కేంద్రానికి తరలించారు.
- జిల్లా కేంద్రంలోని ఓలాడ్జీలో మంగళవారం పోలీసులు తనిఖీలు చేయగా వ్యభిచారం చేస్తున్న ఆరుగురు విటులు, నలుగురు యువతులు పట్టుబడ్డారు. వీరిపై కేసు నమోదు చేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తాం
బన్సీలాల్, మంచిర్యాల సీఐ

ఇటీవల జిల్లా కేంద్రంలో కొందరు లాడ్జీల నిర్వాహకులు అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నట్లు తమ దృష్టికి రావడంతో తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేశాం. హైద్రాబాద్, కరీంనగర్, వరంగల్ ప్రాంతాల నుంచి కొందరు అమ్మాయిలను తీసుకువచ్చి లాడ్జీల్లో వ్యభిచారం చేస్తుండగా పట్టుకున్నాం. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న లాడ్జీలను సీజ్ చేస్తున్నాం. నిబంధనలకు విరుద్ధంగా లాడ్జీలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.



స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 11: అధికారులు స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి బుధవారం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో స మావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితా రూపొందించేందుకు అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఒకే కుటుంబానికి చెందన వారు ఒకే పోలింగ్ కేంద్రంలోకి వచ్చేలా చూడాలని చెప్పారు. అక్టోబరు 19 నుంచి 28 వరకు నూతన ఓటరు నమోదు , మార్పులు, చేర్పులు తొలగింపుల కోసం ఫారం 1 నుంచి 8 వరకు అందిన దరఖాస్తులను పరిశీలించాలని చెప్పారు. ముసాయిదా జాబితా తయారు చేసి అక్టోబరు 29న ప్రచురిస్తామని తెలిపారు. డిసెంబరు 24 వరకు అభ్యంతరాను పరిష్కరించి 2025 జనవరి 1న తుది జాబితా ప్రచురణ కోసం ఎన్నికల సంఘానికి నివేదించి అనుమతి పొందిన అనంతరం జనవరి 6న తుది జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీపీవో వెంకటేశ్వర్‌రావు, ఆర్డీవో హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

- వందశాతం అక్షరాస్యత సాధించాలి

జిల్లాలో వంద శాతం అక్షరాస్యత శాతాన్ని సాధించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నస్పూర్‌లోని కలెక్టర్ చాంబర్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వంద శాతం అక్షరాస్యత సాధించేందుకు న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. జిల్లాలలో లక్ష మందికి పైగా నిరక్షరాస్యులున్నారని, మొదటి విడదలో 20,425 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. అధికారులు అక్షరాస్యతనఉ పెంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, డీఈవో యాదయ్య, డీపీవో వెంకటేశ్వర్‌రావు, అధికారులు కిషన్, రాజేశ్వరి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

లక్షెట్టిపేటరూరల్, సెప్టెంబరు 11 : మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో పారిశుధ్య సిబ్బంది పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌తో మున్సిపాటీలో చేపడుతున్న పారిశుధ్యపనుల గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందన్నారు. పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు. మురుగు కాలువల్లో పూడిక లేకుండా చూడాలన్నారు. నీటి నిల్వ ప్రాంతాల్లో దోమల వృద్ధిని అరికట్టేందుకు బ్లీచింగ్ పౌడర్ , ఆయిల్ బాల్స్ పిచికారి చేయాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్ల సమన్వయంతో ఇంటింటి సర్వే నిర్వహించాలని చెప్పారు. జ్వరం ఉన్న వారిని గుర్తించి అవసరమైన మందులను అందజేయాలని సూచించారు

హత్యాయత్నం కేసులో నలుగురికి జరిమానా

కాసిపేట, సెప్టెంబరు 11: హత్యాయత్నం కేసులో నలుగురికి మంచిర్యాల అదనపు సీనియర్ సివిల్ జడ్జి అర్పిత మారంరెడ్డి జరిమానా విధించినట్లు దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు గురువారం తెలిపారు. దేవాపూర్ పోలీస్ స్టేషన్‌పరిధిలోని ధర్మారావు పేట లంబాడితండాకు చెందిన బిలావత్ భూమాపై 2021 జూన్ 18న అదే గ్రామానికి చెందిన అజ్మీర రంజిత్‌కుమార్, అజ్మీర తిరుపతి, బిలావత్ మమత, అజ్మీర పంగిలు దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. బాధితుడి కొడుకు తిరుపతి దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను కోర్టులో ప్రవేశపెట్టగా రంజిత్‌కుమార్, తిరుపతిలకు ఒక్కొక్కరికి రూ. 25 వేల జరిమానా విధించగా, మమత, పంగిలకు ఒక్కొక్కరికి రూ. 5 వేల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పునిచ్చినట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

లక్షెట్టిపేటరూరల్, సెప్టెంబరు 11: మండలంలోని ఎల్లారం గ్రామానికి చెందిన బిల్ల మొగిలి (46) హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. మొగిలి ఆటో మొబైల్ వ్యాపారం చేసేవాడు. వ్యాపారం కోసం అప్పులు చేశాడు. ఆర్థిక ఇబ్బందులతో ఈ నెల 9న పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. కుటుంబీకులు లక్షెట్టిపేట ఆసుపత్రికి తరించగా వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మొగిలి భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పత్తి పంట ధ్వంసం

నెన్నెల, సెప్టెంబరు 11: ఫారెస్టు అధికారులు తన పత్తి పంటను ధ్వంసం చేశారని నెన్నెలకు చెందిన గిరిజన రైతు జంబి పోశం బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మరో నెల రోజులైతే దిగుబడి చేతికొచ్చే ఐదు ఎకరాల పత్తి పంటను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. నెన్నెల శివారులోని సర్వే నంబరు 672-25లో ఐదు ఎకరాల ప్రభుత్వం భూమిని ఇరవై ఏళ్లుగా సాగు చేసుకుంటున్నాడు. 2006లో భూమి అసైన్‌మెంట్ కాగా, డిజిటల్ పాసుపుస్తకం కూడా ఉంది. పదేళ్లుగా గ్రామీణ బ్యాంకులో పంట రుణం కూడా తీసుకుంటున్నాడు. యేటా పత్తి పంట సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ యేడు గంపెడాశతో సాగు చేసిన పంటను పీకి పడేశారని రైతు దంపతులు విలపిస్తూ చెప్పారు. తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. డిప్యూటీ రేంజర్ లక్ష్మీనారాయణను వివరణ కోరగా తాము పత్తి పంటను ధ్వంసం చేయలేదన్నారు. పోశం చేస్తున్న ఆరోపనలు వాస్తవం కాదని తెలిపారు.

న్యాయనిర్ణేతగా కేసరి అలేఖ్య


అలేఖ్య

రెబ్బెన, సెప్టెంబరు 11: ఛత్తీస్‌గఢ్‌లోని బిలాయ్‌లో ఈ నెల23నుంచి 27వరకు జరిగే ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్స్ గేమ్స్ 2024యోగాసన ఈవెంట్‌కు న్యాయనిర్ణేతగా కేసరి అలేఖ్య ఎంపికయ్యారు. సందర్భంగా తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రావు, జనరల్‌సెక్రెటరీ నందనం కృపాకర్, జిల్లా అధ్యక్షుడు కేసరి అంజనేయులు గౌడ్, సెక్రెటరీ కొలిపాక కిరణ్, మల్లేష్, గురువు రేవెల్లి రాజలింగం, పీఈటీ భాస్కర్ తదితరులు అలేఖ్యను అభినందించారు.

ఆసుపత్రి సిబ్బంది వినూత్న నిరసన

ఆసిఫాబాద్ రూరల్, సెప్టెంబరు 11: వేతనాలు చెల్లించాలని ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలోని సీహెచ్‌సీ సిబ్బంది బుధవారం ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు శ్రీశైలం, మల్లేష్, సత్తార్, మురళీ, మమత, నీల, గుణవంతరావు, ఏఐటీయూసీ నాయకులు చిరంజీవి, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

44క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

బెజ్జూరు, సెప్టెంబరు 11: మహారాష్ట్రకు అక్రమంగా తరలించేందుకు నిలువఉంచిన 44క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. మంగళ వారం రాత్రి మహారాష్ట్రకు తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు మండలకేంద్రంలోని పలువురి ఇళ్లలో చింతలమానేపల్లి ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో బెజ్జూరు పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో గుమ్ముల రిత్విక్ ఇంట్లో 22క్వింటాళ్లు, నౌషాద్‌ఇంట్లో 20క్వింటాళ్లు, సల్మాన్ ఇంట్లో 2క్వింటాళ్లు మొత్తం 44 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనపర్చుకుని బెజ్జూరు పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రైలునుంచి పడి గుర్తుతెలియని యువకుడి మృతి

సిర్పూర్(టి), సెప్టెంబరు 11: సిర్పూర్(టి)-మాకిడి రైల్వేస్టేషన్ మధ్యలో బుధవారం రైలు నుంచి పడి గుర్తు తెలియనివ్యక్తి మృతిచెందినట్లు కాగజ్‌నగర్ జీఆర్పీహెడ్ కానిస్టేబుల్ సురేష్‌గౌడ్ తెలిపారు. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, వయస్సు 25నుంచి 30సంవత్సరాల మధ్య ఉంటుం దని, వైట్‌కలర్ రౌండ్ నెక్ ఫుల్ హ్యాండ్స్ టీషర్టు, బ్లాక్ కలర్‌జీన్స్ పాంట్ ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. ఎవరైనా సమాచారం తెలిసినట్లయితే 9948481902, 8712658605 నంబర్లను సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 11: కాగజ్‌నగర్ పట్టణంలో బుధువారం శ్రీసత్యసాయి సేవాసంస్థల ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నిజమైన మానవత్వం, ఇచ్చుట,క్షమించుట అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సత్యసాయి సంస్థల అధ్యక్షుడు డి జనార్ధన్, జిల్లా యూత్‌కోఆర్డినేటర్ కొడిప్యాక సతీష్, జిల్లా విద్యావిభాగ మహిళ కోఆర్డినేటర్ శ్రీమతి భార్గవి, కాగజ్‌నగర్ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కె.నాగేశ్వర్‌రావు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

రూ.825కే విద్యుత్ మీటర్

చింతలమానేపల్లి, సెప్టెంబరు 11: మండలంలోని అంబగట్టు, గంగాపూర్, ఆడెపల్లి గ్రామాల్లో బుధవారం పేదకుటుంబాలకు రూ.825లకే విద్యుత్ మీటర్లు అందజేసినట్లు డీఈ నాగరాజు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మీటర్లు బిగించుకోలేని వారికి రూ.825కే విద్యుత్ మీటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం ఈనెల 15వరకు ఉంటుందని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈ రవీందర్, నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రాపూర్‌లో హెల్త్ క్యాంపు

చింతలమానేపల్లి, సెప్టెంబరు 11: మండలంలోని రుద్రాపూర్ గ్రామంలో బెజ్జూరు పీహెచ్‌సీ సిబ్బంది హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి అవసరమైన వారికి రక్తపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బందిగణేష్, మానస,సిబ్బంది పాల్గొన్నారు.

నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో జిల్లాను ఉన్నతస్థానంలో నిలపాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, సెప్టెంబరు 11:నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే -2024లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లాలోని అన్ని ప్రభుత్వయజమాన్యాల పాఠశాలలు, ప్రైవేటు ఉన్నతపాఠశాలలు, గురుకులపాఠశాలల ప్రధానోపా ధ్యాయులతో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రవిద్య, మానవవనరుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ అచీవ్‌మెంట్‌సర్వేలో భాగంగా 3,6,9తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. రాండమైజేషన్ ప్రకారం జిల్లాలో 10పాఠశాలలను ఎంపికచేసి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. తదనుగుణంగా విద్యార్థులను ఆ దిశగా సిద్ధం చేయాలని అన్నారు. నాణ్యమైన విద్యను అందించాలని, 4మాక్‌టెస్టులు, 7వారాంతపు పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు బాషాపరమైన సబ్జెక్టులు, గణితం, సైన్స్ సబ్జెక్టులలో విద్యార్థులకు అర్థమయ్యేవిధంగా విద్యాబోధన చేయాలన్నారు. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో భాగంగా నిర్వహించే పరీక్షల్లో జిల్లాను ముందు వరుసలో నిలపాలని అన్నారు. ప్రతి తరగతి గదిలో కనీస అభ్యసన సామర్థ్యాల పోస్టర్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రశ్నపత్రాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, రెగ్యులర్ పీరియడ్‌తోపాటు ఒక అదనపు పీరియడ్ తీసుకొని విద్యార్థులతో మరింత సాధన చేయించాలని తెలిపారు. సమావేశంలో సమన్వయకర్త శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఘనంగా గణేష్ నిమజ్జనం


గణేష్ నిమజ్జనం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆసిఫాబాద్ రూరల్, సెప్టెంబరు 11: జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకులకళాశాల, పాఠశాలతోపాటు గిరిజన గురుకుల పీటీజీ బాలురపాఠశాలలో ప్రతిష్ఠించిన గణనాథులను బుధవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గణనాథుడి శోభాయాత్ర నిర్వహించారు. డీజేపాటలతో విద్యార్థులు కేరింతలు కొడుతూ నృత్యాలు చేస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం తుంపల్లి వాగులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు అనిత, భద్రయ్య, వైస్‌ప్రిన్సిపాళ్లు మల్లేశ్వరి, ఓంకార్, పద్మ, కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం..

బెజ్జూరు: మండలకేంద్రంలోని రంగనాయక ఆలయ ప్రాంగణ వినాయకమండపం వద్ద బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘంసభ్యులు మహేష్, శ్రీవర్ధన్, సతీష్, సంతోష్, కిరణ్‌కుమార్, నీలేష్, పెంటన్న పాల్గొన్నారు.

దహెగాం: మండలకేంద్రంలోని శివకేశవాలయం వద్ద, వడ్లవాడ శ్రీఆంజనేయం గణేష్, ఎల్కరివాడ శ్రీగణేష్, టగవర్‌వాడ శ్రీగణేష్ మండపాల వద్ద నిర్వాహకులు నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు.

డీజేలకు అనుమతులు లేవు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 11: గణేష్ నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించే గణేష్ నిమజ్జన ఊరేగింపులకు డీజేలకు అనుమతులులేవని సీఐ సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం గణేష్‌నిమజ్జనాన్ని దృష్టిలో పెట్టుకొని మండలంలో గణేష్‌నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు డీజేసౌండ్ సిస్టంనిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీజే నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

వాంకిడి ఎంపీడీవోగా ప్రభుదయ

వాంకిడి, సెప్టెంబరు 11: మండల ఎంపీడీవోగా ప్రభుదయ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన నస్రుల్లాఖాన్ బెజ్జూరు మండలానికి బదలీపై వెళ్లగా సిర్పూర్(యు) మండలంలో ఎంపీడీవోగా పనిచేస్తున్న ప్రభుదయ వాంకిడికి బదిలీపై వచ్చారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత


విద్యార్థుల తల్లిదండ్రులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్

ఆసిఫాబాద్, సెప్టెంబరు 11: జిల్లాకు చెందిన ఇద్దరు పేద విద్యార్థుల చదువుకు ఆర్థికసాయం అందజేశామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ముఖ్య ప్రణాళికాధికారి కోటయ్యనాయక్‌తో కలిసి డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి ఆర్థికసాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సిర్పూర్ (యు) మండలం పుల్లారా గ్రామానికి చెందిన మర్సుకోల బాదిరావు కుమారుడు కృష్ణ బిటెక్ ప్రథమ సంవత్సరం ఐఐటీ రాయచూర్, కర్ణాటకలో, వాంకిడి మండల కేంద్రానికి చెందిన దర్గంమహేందర్ కుమారుడు అర్జున్ బీటెక్ ప్రథమ సంవత్సరం ఐఐటీ జోద్పూర్‌లో చదువుతున్నారని, వీరి చదువుకు ల్యాప్‌ట్యాప్ కొనుగోలు చేసేందుకు ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి ఆర్థికసాయం కింద చెక్కులు అందజేశామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు చదువులో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదివాసీలపై అన్యాయంగా కేసులు

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 11: ఆదివాసీలపై పోలీసులు అన్యాయంగా కేసులుపెట్టారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుచిత్ అన్నారు. జైనూర్‌లో ఇటీవల జరిగిన గొడవల్లో అరెస్టయిన 10మందిని కరీంనగర్ జిల్లా జైలులో ఉంచారు. వారితో కుటుంబసభ్యులు, హైకోర్టు న్యాయవాదులు, బీజేపీనాయకులు కరీంనగర్‌జైలులో బుధవారం ములాఖత్ అయ్యారు. అనంతరం ఆదివాసీలతో కలిసి బీజేపీ నాయకులు కరీంనగర్ జైలు బయట మీడియాతో మాట్లాడారు. గతనెల 31నఆదివాసీ మహిళతన సోదరునికి రాఖీ కట్టి ఇంటికి వస్తుండగా ఓ వ్యక్తి లైంగిక దాడికి యత్నించి తీవ్రంగా కొట్టాడన్నారు. ఈఘటనను ప్రమాదంగా చిత్రీకరించి నిందితుడు పారిపోయాడని, ఆ తరువాత మహిళ తనకు జరిగిన అన్యాయాన్ని బంధువులకు తెలిపిందన్నారు. నిందితుడు గతంలో ఓ గిరిజన మహిళ భర్తనుహత్యచేసి ఆమెను లోబర్చుకున్నాడన్నారు. అదేవ్యక్తి మళ్లీ ఇప్పుడు అఘాయిత్యానికి పాల్పడటంతో గొడవలు చెలరేగాయన్నారు. 10మంది ఆదివాసీలను అన్యాయంగా జైల్లో పెట్టారన్నారు. జైలులోవారితో మాట్లాడేందుకు వచ్చామని, వారికిబెయిల్ కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

సంక్షిప్త సమాచారం..

బెజ్జూరు: పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైనవిద్య అందించాలని సలుగుపల్లి స్కూల్‌కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని సలుగుపల్లి, కుకుడపాఠశాలలను ఆయన తనిఖీచేశారు.

దహెగాం: మండలంలోని కోత్మీర్, అయినం గ్రామపంచాయతీలను బుధవారం మండల ప్రత్యేకాధికారి సజీవన్ తనిఖీచేశారు. క్లోరినేషన్‌చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండాచర్యలు తీసుకోవాలన్నారు.

-మండలకేంద్రంలో బస్టాండు ఏర్పాటుకు స్థలం కేటాయించాలని బుధవారం తహసీల్దార్ కవితకు మండల యువకులు వినతిపత్రం అందజేశారు. బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

-మండలంలోని అంగన్‌వాడీకేంద్రంలో బుధవారం పోషణమాసంకార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ అనసూర్య చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

సిర్పూర్(టి): మండలంలోని టోంకిని,పారిగాం తదితర గ్రామాల్లోవర్షాలతో పెన్‌గంగా బ్యాక్‌వాటర్‌లో నష్టపోయినపంటలను బుధవారం హార్టికల్చర్‌అధి కారి సుప్రజ,ఏఈవోనేహాతబసుంక్షేత్రస్థాయిలో పరిశీలించారు.

బాబోయ్.. కుక్కలు..

- గుంపులుగా రోడ్లపై శునకాలు
- భయందోళనలో ప్రజలు

వాంకిడి, సెప్టెంబరు 11: మండలవ్యాప్తంగా కుక్కల బెడద తీవ్రమవుతోంది. ఎక్కడచూసినా గుంపులు గుంపులుగా కుక్కలు తిరుగుతున్నాయి. వాహనదారుల వెంటపడుతూ అరుస్తున్నాయి. మంగళవారం సాయంత్రం వ్యవసాయపనులు ముగించుకొని ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తుండగా కుక్కలు అడ్డం రావడంతో బైక్‌కిందపడి ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. రాత్రి వేళల్లో ఎవరైనా ఒక్కరు కనిపిస్తే అరుస్తూ కరవడానికి పైకి వస్తున్నాయి. ముఖ్యంగా చిన్నారులు బడికి వెళ్లి తిరిగివచ్చే వరకు కుక్కలతో ఏమి జరుగుతుందోనని తల్లిదండ్రులు వణికిపోతున్నారు. ఇప్పటికే అధికారులు మండలంలో కుక్కల సర్వే నిర్వహించినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదని ప్రజలు వాపోతున్నారు.


ప్రధాన రహదారిపై కుక్కలు


గాయపడిన మహిళలు

పత్తి రైతుల్లో దిగుబడిపై దిగాలు



వర్షాలకు నీట మునిగిన పంట (ఫైల్)

- వర్షాలకు చేలలో నిలిచిన వరదనీరు
- మొక్కల్లో లోపించిన పెరుగుదల
- నేటికీ పూత, కాత లేని వైనం
- పెరిగిన కలుపు మరో సమస్య

ఆసిఫాబాద్, సెప్టెంబరు 11: ఆరుగాలం శ్రమించే రైతన్నకు ఏటేటా కష్టాలు తప్పడం లేదు. అతివృష్టి, అనావృష్టితో ఏటా ఏదో ఒక రూపంలో జిల్లా రైతాంగం అతలాకుతలమవుతోంది. ఏటేటా పంట సాగు ఖర్చులు పెరుగుతుండడం, గిట్టుబాటు ధర లభించకపోవడం రైతులకు మరో దెబ్బ. ఈ ఏడాది వానాకాలం సీజన్ ప్రారంభంలో రైతాంగానికి తీవ్రంగా నష్టం వాటిల్లింది. వర్షాకాలం ప్రారంభంలో సమయానికి వర్షాలు కురియక మొదటిసారి విత్తిన విత్తనాలు మొలకెత్తలేదు. మళ్లీ రెండోసారి విత్తనాలు నాటారు. అయితే జూలై చివరివారం నుంచి ఏకదాటిగా వర్షాలు కురుస్తునే ఉండటంతో పంటలో నీరు నిలిచి మొక్కల్లో ఎదుగుదల లోపించింది. జిల్లాలో వర్షాల కారణంగా సుమారు ఐదువేల ఎకరాలలో పత్తిపంటకు నష్టం వాటిల్లింది. వానకాలం సీజన్‌లో సుమారు 4.60లక్షల ఎకరాల్లో రైతులు జిల్లాలో వివిధ పంటలను సాగు చేస్తున్నారు. ఇందులో పత్తి పంటదే సింహభాగం. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పంట చేనులలో వరదనీరు నిల్వ ఉండి మొక్కలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అక్టోబరు, నవంబరు మాసాల్లో చేతికి రావాల్సిన పత్తిలో ఇంత వరకు ఆశించిన స్థాయిలో పూత, కాత లేదు.

జిల్లాలో సాగు ఇలా..

జిల్లాలో వానకాలం సీజన్‌లో 4.60లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయి. ఇందులో 3.50 లక్షల ఎకరాల్లో పత్తి, 59వేల ఎకరాల్లో వరి, 38వేల ఎకరాల్లో కంది, 680ఎకరాల్లో జొన్న, 1700 ఎకరాల్లో పెసర, 742ఎకరాల్లో మొక్కజొన్న, సోయబీన్ 6089 ఎకరాలు, మిరప 3173ఎకరాలు, వేరుశెనగ 178 ఎకరాలు, ఆముదాలు 10ఎకరాలు, నువ్వులు 10 ఎకరాలలో సాగు చేస్తున్నారు. జిల్లాలో ప్రతి ఏటా రైతులు పత్తిపంట వైపే మొగ్గు చూపుతున్నారు.

దిగుబడిపై దిగులు

జిల్లాలో పత్తి రైతులు ఈ ఏడాది ఆశించిన స్థాయిలో దిగుబడి రాదని దిగులు చెందుతున్నారు. అధిక వర్షాలతో ఆశించిన స్థాయిలో పంట ఎదుగుదల లేకపోవడం, ఇప్పటికీ పూత, కాత దశలో పంట ఉండటంపై రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఏటేటా పత్తిపంట సాగుకు ఖర్చులు పెరుగుతున్నా రైతులకు మాత్రం గిట్టుబాటు ధర లభించడం లేదు. దీంతో పత్తి సాగు రైతన్నల పాలిట భారం అవుతున్నది. పెరుగుతున్న సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకుని మద్దతు ధర ఇంకా పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఐదువేల ఎకరాల్లో దెబ్బతిన్న పత్తి..

జిల్లా వ్యాప్తంగా వర్షాలకు ఐదువేల ఎకరాలలో పత్తి పంటకు నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనాలు వేశారు. కొన్ని మండలాల్లో పంటలు నీట మునగగా నది పరివాహక ప్రాంతాల్లోని పంటచేలల్లో ఇసుక మేటలు వేశాయి. వర్షాలతో పంట చేలలో నీరు నిలువ ఉండటంతో పంటలన్నీ జవుకుపట్టి మొక్కల ఎదుగుదల నిలిచి పోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పత్తిపంట సాగుచేస్తున్న రైతాంగానికి కలుపు తీయడానికి కూడా వీలు లేకుండా వర్షాలు కురవడంతో ఏపుగా పెరిగిన కలుపుతో సైతం పంట ఎదుగుదల తగ్గిందని రైతులు వాపోతున్నారు.

పంట ఎదుగుదల తగ్గింది..: వెంకటేష్, రైతు



ఈ ఏడాది కురిసిన వర్షాల కారణంగా రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది. మొలకెత్తే దశలో వర్షాలు కురవక, మొక్కలు పెరిగే దశలో భారీవర్షాలు కురవడంతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పంట చేనులు వర్షం, వరదనీటితో నిండిపోయి చాలమటుకు జవుకుపట్టాయి. దీంతో పత్తిపంట ఎదుగుదల తగ్గింది. నవంబరులో పంట చేతి కందాల్సి ఉండగా వర్షాలతో ప్రస్తుతం పూత, కాత దశలోనే ఉంది. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.



పూత, కాత లేకుండా ఉన్న పత్తి పంట

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా



లబ్ధిదారులతో ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ రూరల్, సెప్టెంబరు 11: అర్హులందరికీ సంక్షేమపథకాలు అందేలా కృషిచేస్తానని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసిఫాబాద్ మండలానికి చెందిన 129మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండోచైర్మన్ అలీబీన్ అహ్మద్, భీమేష్, బాబురావు, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

కెరమెరి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 51మంది లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అబ్దుల్‌కలాం, మోతీరాం, తహసీల్దార్ దత్తుప్రసాద్‌రావు, ఎంపీడీవో అంజద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..

వాంకిడి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. బుధవారం తహసీల్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తులంబంగారం ఆడపడుచులకు నేటికీ ఇవ్వలేదన్నారు. రైతుబంధు నేటివరకు రైతుల అకౌంట్‌లో జమకాలేదన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జాబిరెపెంటు, తహసీల్దార్ రియాజ్‌అలీ, గిర్దవర్‌మాజీద్, మాజీజడ్పీటీసీ అజయ్ కుమార్, మాజీసర్పంచు బండె తుకారాం, పార్టీనాయకులున్నారు.

కొండాలక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి..

ఆసిఫాబాద్, సెప్టెంబరు 11: జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్‌బాపూజీ పేరుపెట్టాలని బీసీ యువ జనసంఘం నాయకులు ఎమ్మెల్యే కోవ లక్ష్మికి బుధవారం వినతిపత్రం అందజేశారు. బాపూజీ మనజిల్లాలోని వాంకిడిలో జన్మించి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని ఎన్నో ఉద్యమాలుచేసిన మహనీయుడని, తెలంగాణ తొలి,మలిదశఉద్యమంలో పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయి, బాలాజీ, బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివి



నివాళులు అర్పిస్తున్న అటవీ అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 11: అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా అటవీఅధికారి నీరజ్‌కుమార్‌టిబ్రేవాల్ అన్నారు. అటవీ అమరల వీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా అమరవీరులకు ఘనంగా నివాళు లు అర్పించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్‌ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడిజిల్లాలో అటవీఅధికారులు షేక్‌షైదర్, గౌస్ మోహినుద్దీన్, కొండల్‌రావ్, శ్రీహరి విధి నిర్వహణలో వివిధసంఘటనల్లో మృతిచెందారన్నారు. అటవీశాఖ అమరవీరుల ఆత్మకు శాంతికలగాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ వారిసేవలను గుర్తుచేశారు. ఇప్పటి వరకు మూడుదశాబ్దాలలో దాదాపు 32మంది అటవీఅధికారులు విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయారన్నారు. సిబ్బంది వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకుసాగాలన్నారు. అడవుల సంరక్షణలో తమవంతు పాత్రపోషించాలని సూచించారు. కార్యక్రమంలో రేంజ్ అధికారి గోవింద్ సింగ్ సార్దర్, డిప్యూటీ రేంజ్‌అధికారులు యోగేష్, సరోజరాణి, సిబ్బంది పాల్గొన్నారు.

17న ప్రజాపాలన దినోత్సవం

ఆసిఫాబాద్, సెప్టెంబరు 11: సెప్టెంబరు 17న ప్రజాపాలన దినోత్సవంగా పరిగణిస్తూ వేడుకలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకుగాను బుధవారం తెలంగాణ రాష్ట్రముఖ్య కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులను జారీచేశారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరిం చుకొని జిల్లాలో జాతీయజెండాను ఎగురవేయాలని ఉత్తర్వులు వెలువరిచారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా ప్రజాప్రతినిధులను ఎంపికచేయగా జిల్లాకు శాసనమండలి డీప్యూటీచైర్మన్ బండప్రకాష్‌హాజరై జాతీయజెండాను ఆవిష్కరించి వేడుకల్లో పాల్గొననున్నారు.

18నుంచి డీఈఐఈడీ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

ఆసిఫాబాద్ రూరల్, సెప్టెంబరు 11: జిల్లాలోఈనెల18నుంచి 2022-24 బ్యాచ్‌తోపాటు గతబ్యాచ్‌లో ఒకసారి ఫెయిల్ అయిన అభ్యర్థులకు డీఈఐఈడీ (డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్) ద్వితీయసంవత్సరం పరీక్షలు నిర్వహిస్తామని డీఈవో అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల18న పేపర్-1, 19న పేపర్-2, 20న పేపర్-2, 21న పేపర్-4, 23న పేపర్-5, 24న పేపర్-6 నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని ఆసిఫాబాద్ మండకేంద్రంలో గల జిల్లాపరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ప్రతిరోజు9నుంచి 12గంటలవరకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థుల సౌకర్యార్థం పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశామన్నారు.

స్పష్టమైన ఓటరు జాబితా తయారీకి సహకరించాలి

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, సెప్టెంబరు 11: స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో అధికారులకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపుకలెక్టర్ దాసరి వేణు, ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి ప్రత్యేకఓటరు జాబితా సవరణ-2025లో భాగంగా ఇంటింటి సర్వేపై గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి ఓటర్‌సర్వే కార్యక్రమం 59 శాతం పూర్తి అయిందని, పూర్తిస్థాయిలో జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఇప్పటివరకు 699మంది ఓటర్లు గ్రామాన్ని వదిలివెళ్లారని, 992 మందిఓటర్లు మరణించారని, 356మందిఓటర్ల ఫొటోలు జాబితాలో సరిగ్గాలేవన్నారు. 291మంది ఓటర్లు రెండుసార్లు ఓటరుజాబితాలో ఉన్నారని బూత్‌స్థాయి అధికారులు గుర్తించినట్లు తెలిపారు. ఈనెల20లోగా ఇంటింటి సర్వేను పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒకేకుటుంబంలోని ఓటర్లను ఇంటి నెంబరు ప్రకారం ఒకేపోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేవిధంగా జాబితా రూపొందిస్తున్నామన్నారు. రాజకీయపార్టీల ప్రతినిధులు ఇంటింటిసర్వే కార్యక్రమంలో పాల్గొని అధికారులకు సహకరించి స్పష్టమైన జాబితా రూపొందించేందుకు కృషిచే యాలని తెలిపారు.

ఈవీఎంల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు..



ఈవీఎం భద్రపరిచిన గదిని పరిశీలిస్తున్న కలెక్టర్

జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్‌యంత్రాల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ దాసరివేణు, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి గుర్తింపుపొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాకేంద్రంలోని ఈవీఎం గోదాంను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోఎలక్ట్రానిక్ ఓటింగ్‌యంత్రాల రక్షణ దిశగా కట్టుదిట్టమైన భద్రతఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాకేంద్రంలోని వ్యవసాయమార్కెట్‌యార్డులో భద్ర పరిచిన 2024పార్లమెంట్ ఎన్నికల్లో ఉపయోగించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గదినితెరిచి రాజకీయపార్టీల సమక్షంలో బందోబస్తు మధ్య ఈవీఎంలను గోదాంకుతరలించి భద్రపర్చుతామని తెలిపారు. గోదాంవద్ద పటిష్టమైనభద్రత కల్పించడంతోపాటు సీసీకెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు.



ఆసుపత్రి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి..

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించా లని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. బుధవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి తుకారాం భట్‌తో కలిసి జిల్లాకేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లోని వార్డులు, ల్యాబ్, పరిసరాలు, రోగులకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల నుంచి ప్రజలకు సరైనవైద్యం అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యసేవల సంబంధిత ధరల పట్టికను ప్రదర్శిం చాలని తెలిపారు.

మెనూప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలి..

విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకవిలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఆశ్రమఉన్నత బాలురపాఠశాలను సంద ర్శించి తరగతిగదులు, వంటశాల, భోజనశాల, మూత్రశాలలు, వాటర్‌ట్యాంక్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన నిత్యావసర వస్తువులు, తాజాకూరగాయలు వినియోగించాలన్నారు. ప్రభుత్వం అందించిన మెనూ తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విధులపట్ల సమయపాలన పాటించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేసి వార్షిక పరీక్షలో ఉత్తమఫలితాలు సాధించే విధంగా కృషిచేయాలని తెలిపారు. హరితహారంలో భాగంగాపాఠశాల ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. నూతనంగా మంజూరైన పాఠశాల భవనాల నిర్మాణానికి సంబంధించి స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లాగిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, వార్డెన్ కిషన్, పీడీ మధుసూదన్, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, ప్రేమలత, అనిత, లక్ష్మినారాయణ, గోపాల్, జాగేశ్వర్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషిచేద్దాం

- జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎంవీ రమేష్‌బాబు



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్‌బాబు

ఆసిఫాబాద్, సెప్టెంబరు 11: జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల నివారణకు అందరం సమష్టిగా కృషిచేద్దామని జిల్లా ప్రధానన్యాయాధికారి ఎంవీ రమేష్ బాబు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా మహిళ, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నషాముక్త్‌భారత్ నవ్య కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా సీనియర్ సివిల్‌జడ్జి యువరాజాతో కలిసిహాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా ప్రధానన్యాయాధికారి మాట్లాడుతూ విద్యార్థులు, యువతభవిష్యత్‌పై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలన్నారు. గుట్కా, సిగరేట్, ఆల్కహాల్, గంజాయి, ఇతర డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయన్నారు. వీటికి బానిసలైన వారు క్షణికావేశంలో అనాలోచిత పరిస్థితులలో నేరాలకు పాల్పడుతూ శిక్షలు అనుభవిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా యువత, మైనర్లు వీటి బారినపడి జీవితం నాశనం చేసుకుంటున్నారని అన్నారు. వీటిపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయాలని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకుదూరంగా ఉండాలన్నారు. వీటిని నియంత్రించేందుకు గ్రామాల్లో మహిళాసంఘాలతో సమావేశాలు నిర్వహించడంతోపాటు బ్రహ్మకుమారిల సహకారం తీసుకొని ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లలో మద్యానికి బానిసలైన వారి సంక్షేమంకోసం పునరావాస కేంద్రాల ఏర్పాటుకు ప్రతి పాదనలు పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, సభ్యులు, బ్రహ్మకుమారిలు మనీషా, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పును పునః సమీక్షించాలి

కాగజ్‌నగర్, సెప్టెంబరు 11: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టుఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని ఎస్సీవర్గీకరణ వ్యతిరేకత పోరాటసమితి జిల్లా అధ్యక్షుడు సునీల్ డిమాండు చేశారు. బుధవారం ఎస్సీవర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్‌కలెక్టర్ కార్యాలయ డీవోఏకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దుర్గం విస్తారు, అజయ్‌కుమార్, వెంకటేష్, తౌటి తిరుపతి, రాజనర్సయ్య, శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, మామిడి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు



కన్వేయన్స్ డ్రైవర్ల వేతన సమస్య పరిష్కరించాలి

శ్రీరాంపూర్, సెప్టెంబరు 11: కన్వేయన్స్ డ్రైవర్ల వేతనసమస్య పరిష్కరించాలని ఈనెల 13నుంచి నిరవధికసమ్మె చేపట్టనున్నట్లు సింగరేణికాంట్రాక్టు కార్మికులసంఘం (సీఐటీయూ) రాష్ట్రఅధ్యక్షుడు దూలం శ్రీనివాస్ పేర్కొన్నారు. కన్వేయన్స్ డ్రైవర్లతో బుధవారం ఆయన జీఎం కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్ల వేతనసమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మెచేస్తామని గతనెల29నసింగరేణి అధికారులకు నోటీసు అందించినట్లు పేర్కొన్నారు. అయినా సమస్యను పరిష్కరించకపోవడం సరికాదన్నారు. సింగరేణి అధికారులు సమస్య పరిష్కరించి పనిభద్రత కల్పించి, న్యాయం చేయాలని కోరారు. 13వ తేదీనుంచి నిర్వహించే నిరవధికసమ్మెలో కన్వేయన్స్‌డ్రైవర్లు పాల్గొనాలనివిజ్ఞప్తి చేశారు.



ధర్నా చేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్లు

వెంటిలేషన్ సమస్య పరిష్కరించండి: ఐఎన్‌టీయూసీ

శ్రీరాంపూర్, సెప్టెంబరు 11: గనిలో వెంటిలేషన్ సమస్య పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జె శంకర్‌రావు కోరారు. ఆర్కే7 గనిపై బుధవారం బాయిబాట కార్యక్రమం నిర్వహించగా, ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వెంటిలేషన్ సక్రమంగా లేకపోవడంతో పనిస్థలాల్లో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. లాభాల వాటాను వచ్చేనెలలో అందేలా చూస్తామని, పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మాఫీ చేయించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేంద్రనాయకులు గరిగె స్వామి, సీహెచ్ భీంరావు, తిరుపతిరెడ్డి, ల్యాగల శ్రీనివాస్, ఏరియానాయకులు వెంకటేశ్వర్లు, భూపతి అశోక్, రాకేష్ రెడ్డి, సత్యనారాయణ, పిట్ కార్యదర్శి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌కే న్యూటెక్ పిట్ కమిటీ

శ్రీరాంపూర్, సెప్టెంబరు 11: మైనింగ్‌స్టాఫ్ సబ్‌కమిటీ(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆర్‌కే న్యూటెక్ గని పిట్ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. పిట్‌కార్యదర్శిగా దీక్షిత్ రెడ్డి, సహాయకార్యదర్శిగా ప్రవీణ్, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అక్రం పాషా, రిలే కార్యదర్శులుగా కొట్టె శంకరయ్య, గోడాల శ్రీనివాస్, తోట వేణు, మేకల సమ్మయ్య ఎన్నికయ్యారు. ముఖ్యఅతిథులుగా ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్‌కార్యదర్శిగా షేక్ బాజీసైదా, కాంట్రాక్ట్‌వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్ హాజరు కాగా, పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీ నాయకులు రాజశేఖర్, బాలకృష్ణ, మారెపల్లి బాబు, బొడ్డు చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ మృతిని గని ప్రమాదంగా పరిగణించాలి

శ్రీరాంపూర్, సెప్టెంబరు 11: ఇందారం-1ఏ గనికార్మికుడు శ్రీనివాస్ మృతిని గనిప్రమాదంగా పరిగణించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి ఎస్ వెంకటస్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పనిస్థలంలోనే అస్వస్థతకు గురైన శ్రీనివాస్‌ను ఏరియాఆస్పత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు ఆయన చనిపోయినట్లు చెప్పారన్నారు. ప్రమాదాలు జరిగన సమయంలో బాధ్యులపై చర్యలు తీసుకున్నట్లయితే కార్మికుల ప్రాణాలను కాపాడవచ్చని సూచించారు. శ్రీనివాస్ మృతిని గని ప్రమాదంగా గుర్తించి, వారి కుటుంబానికి రావాల్సినబెనిఫిట్స్ అందించాలని వెంకటస్వామి డిమాండ్ చేశారు.

మందమర్రి టౌన్: శ్రీనివాస్ మృతిని గని ప్రమాదంగా గుర్తించాలని సీఐటీయూ నాయకులు వెంకటస్వామి, రాజేందర్ పేర్కొన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ గనిలో గాలి లేకపోవడం వల్లే అస్వస్థతకు గురైన శ్రీనివాస్‌ను ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చేలోపు మృతి చెందాడని తెలిపారు. గనుల్లో కార్మికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై త్వరలోనే సీఎండీతోపాటు ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తామన్నారు.

యాజమాన్యమే బాధ్యత వహించాలి

మంచిర్యాల కలెక్టరేట్: శ్రీనివాస్ మృతికి సింగరేణియాజమాన్యమే బాధ్యత వహించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్రఉపాధ్యక్షుడు జైపాల్ సింగ్, ప్రధానకార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, వర్కింగ్‌ప్రెసిడెంట్ నీరటి రాజన్న డిమాండ్ చేశారు.

బుధవారం జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ శ్రీనివాస్ గనిలోపల ఊపిరాడక ఉక్కిరిబిక్కిరై మృతిచెందాడని తెలిపారు. అతడిమృతికి కారణమైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు దేవి సత్యం, అంజయ్య, శ్రీహరి, సుధాకర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

శ్రీరాంపూర్, సెప్టెంబరు 11: మంచిర్యాలలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న హెడ్ కుక్(1), అసిస్టెంట్‌కుక్(1), స్కావెంజర్(1) పోస్టులకు కాంట్రాక్టుపద్ధతిలో పనిచేసేందుకు జిల్లాకు చెందిన అభ్యర్థులనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లావిద్యాశాఖాధికారి యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల12నుంచి 17వతేదీ సాయంత్రం 5గంటల్లోగా ఐడీవోసీలోని రూమ్ నెంబర్ ఎస్-17లోగల డీఈవో కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. హెడ్‌కుక్ పోస్టుకు పదో తరగతి, అసిస్టెంట్ కుక్, స్కావెంజర్ పోస్టుకు ఏడో తరగతి చదివిన వారు అర్హులని ఆయన వివరించారు.

సింగరేణిలో క్రీడాకారులకు కొదువ లేదు: జీఎం

మందమర్రి టౌన్, సెప్టెంబరు 11 : సింగరేణిలో క్రీడాకారులకు కొదువలేదని మందమర్రి జీఎం దేవేందర్ పేర్కొన్నారు. బుధవారం సీఆర్ క్లబ్‌లో బెల్లంపల్లి, మందమర్రి ఏరియా సింగరేణి పాఠశాల మైదానంలో వెయిట్‌లిఫ్టింగ్, బాడీబిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏరియాస్థాయిలో రాణించి కోల్ ఇండియాలో కూడా పథకాల పంట పండించాలన్నారు. సీఎండీ క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టారని, పథకాలు సాధించే వారికి సీఎండీ కూడా చేయూతనిస్తారని తెలిపారు. అనంతరం ఆయన వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించారు.

స్వచ్ఛత కార్యక్రమంపై జీఎం సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న జీఎం ఎం శ్రీనివాస్

రెబ్బెన, సెప్టెంబరు 11: బెల్లంపల్లి ఏరియాలోని జీఎం కార్యాలయంలో బుధవారం స్వచ్ఛత కార్యక్ర మంపై జీఎం ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియాలో స్వచ్ఛతపై స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబరు 2నుంచి 31వరకు వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ముందుగా కార్యాలయాలు, కాలనీలు పరిశుభ్రంగా ఉండేట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కె.రాజమల్లు, ఖైరిగూడ పీఎం నరేందర్, ఏరియా ఇంజనీర్ భీంరావు జాడే, అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

చేరికలపై దృష్టి సారించిన ఏఐటీయూసీ

మందమర్రి టౌన్, సెప్టెంబరు 11: సింగరేణిలో కార్మిక గుర్తింపుసంఘం ఏఐటీయూసీ యూనియన్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకుసాగుతోంది. దీనిలో భాగంగా ఏరియాలోని కేకే5గనికి చెందిన పలు డిపార్టుమెంట్ల కార్మికులు పెద్ద సంఖ్యలో ఆ యూనియన్‌లో చేరారు. దీనికి తోడు గుర్తింపుపత్రం రావడంతో కమిటీలను వేయడంపై నాయకులు దృష్టిపెట్టారు.